నేటి దినపత్రిక
# సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

సోమవారం | 09 డిసెంబర్ 2024 | పేజీలు 8

## వైసీపీ బలోపేతానికి పక్కా ప్రణాళిక



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు వైసీపీ నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డితో 42వ డివిజన్ కార్పొరేటర్ కరిముల్లా ఆధ్వర్యంలోని రాంజీనగర్‌లోని తన కార్యాలయంలో భారీస్థాయిలో కార్యకర్తలు ఆదివారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వైసీపీ బలోపేతానికి తామంతా కలిసికట్టుగా పనిచేస్తామని ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అందరం కలిసికట్టుగా పనిచేసి పార్టీని బలోపేతం చేద్దామని వారికి సూచించారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. వైఎస్ఆర్ సీపీని మళ్లీ అధికారంలోకి తెచ్చుకొని జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి వారికి పిలుపునిచ్చారు.



## అమ్మవారి ఆలనా.. పాలనా..
# చూసేదెవరు ?

- జొన్నవాడ పుణ్యక్షేత్రంలో కనిపించని ఆలయ ఈవో, చైర్మన్
- ఎవరికి ఇష్టం వచ్చినట్టు వారు వ్యవహరిస్తున్న ఆలయ సిబ్బంది
- ఆలయ ఈవోపై భక్తుడు ఫిర్యాదు

**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :**

బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన జొన్నవాడ మల్లికార్జున స్వామి సమేత కామాక్షితాయి ఆలయ ఈవో శ్రీనివాసులు రెడ్డిపై అమ్మవారి భక్తుడైన బుచ్చి పట్టణానికి చెందిన మల్లికార్జున రావు దేవాదాయ శాఖకు ఫిర్యాదు చేశారు. కాళరాత్రి నవావరణ పూజ అనంతరం దర్శనం కల్పించలేదని సిబ్బందిని అడిగితే.. దురుసుగా ప్రవర్తించారని, ఆలయానికి వచ్చే భక్తులను అవమానించే విధంగా ఈఓ శ్రీనివాసులు రెడ్డి ప్రవర్తన ఉందని ఆరోపించారు. దీనిపై దేవాదాయ శాఖ విచారణకు ఆదేశించింది. విచారణ అధికారిగా డిప్యూటీ కమిషనర్ అయిన పెంచలకోన దేవస్థానం ఈవో పోరెడ్డి శ్రీనివాసులు రెడ్డిని నియమిచ్చింది. ఆదివారం జొన్నవాడ కామాక్షితాయి ఆలయ కార్యాలయంలో ఆర్వభూమి వెంకట శ్రీనివాసులురెడ్డిని విచారణ చేశారు. ఫిర్యాదు చేసిన భక్తుడి నుండి ఈవో నుండి స్టేట్‌మెంట్ రికార్డ్ చేసుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ.. భక్తుడు ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టామని తెలిపారు. ఇరువురు వద్ద నుండి రికార్డు చేసుకున్న స్టేట్‌మెంట్‌ను ఉన్నతాధికారులకు సమర్పిసామని తెలిపారు.

### కామాక్షమ్మ భక్తుడు మల్లికార్జున ఆవేదన..

కామాక్షితాయి భక్తుడైన మల్లికార్జున రావు మాట్లాడుతూ.. ప్రస్తుత -మిగతా 4లో

మద్యం షాపును ఎత్తివేయండి..

## మహాప్రభో !



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు వాకర్స్ రోడ్డులోని మద్యం షాప్‌ను ఎత్తివేయాలని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కె.సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. 34 రోజులుగా మద్యం షాపును ఎత్తి వేయాలని శాంతియుతంగా పిల్లలు, మహిళలు, యువకులు, వృద్ధులు నిరసన తెలియజేస్తున్నా.. ప్రభుత్వం పట్టించుకోలేదని వాపోయారు. పీసీసీ అధ్యక్షుడు చేవూరు దేవకుమార్ రెడ్డి పిలుపు మేరకు నివాసిత ప్రాంతాల మధ్య ఎప్పుడు రద్దీగా ఉండే ప్రాంతం, చుట్టుపక్కల మసీదు, మదరసా, దేవాలయాలు, బస్‌స్టాప్, కూరగాయల షాపులు ఉండే ప్రాంతంలో మద్యంషాపు పెట్టడం అన్యాయమని అడ్వకేట్ సుధీర్ అన్నారు. తాగుబోతుల వీరంగం చేసేలా, దొంగతనాలకు కేంద్రమయ్యేలా ఈ ప్రాంతం తయారవుతుందని, వెంటనే మద్యంషాపును ఎత్తివేయాలని వారు కోరారు. కార్యక్రమంలో జుబేర్, అడ్వకేట్ ప్రతాప్, సుధాకర్ దీపక్ తదితరులు పాల్గొన్నారు.


## విద్యుత్ అధికారుల అవినీతికి మరో నిదర్శనం ఈ భవనం

2లో..

అమరజీవి..

## భవిష్యత్తు తరానికి ఆదర్శనీయం

- పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితమే మన రాష్ట్రం
- మహానుభావుల గొప్పతనాన్ని భవిష్యత్తు తరాలకు తీసుకువెళ్లాలి
- ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే ఇంటూరి
- కందుకూరులో ఘనంగా అమరజీవి విగ్రహావిష్కరణ



2లో..

## గిరిజనులకు అండగా ఉంటా

- త్వరలో యానాది కార్పొరేషన్ ఏర్పాటు
- గిరిజన ప్రాంతాలలో ఎస్టీ సబ్‌ప్లాన్ అమలు చేసి మౌలిక సదుపాయాల కల్పన
- గిరిజనులకు పక్కా గృహాలపై సీఎం చంద్రబాబు హామీ
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు నుంచి చంద్రబాబు నాయుడు వరకు గిరిజన సంక్షేమమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ పని చేస్తోందని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. విడవలూరు మండలం పార్లపల్లి గ్రామంలో ఏఆర్‌డీ స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె -మిగతా 2లో

# మెగా పేరెంట్స్ మీటింగ్.. అట్టర్‌ప్లాప్

## రాజకీయ వేదికగా పేరెంట్స్ సమావేశం : ఎమ్మెల్సీ పర్వతరెడ్డి ఫైర్


**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మెగా పేరెంట్స్ రాజకీయ వేదికగా మలుచుకున్నారే తప్ప, స్కూల్స్ అభివృద్ధిపై ఏమాత్రం చర్చ జరగలేదని నెల్లూరు సిటీ వైసీపీ ఇంచార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి అధికార పార్టీపై తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మెగా పేరెంట్స్ సమావేశాన్ని రాజకీయ సమావేశంగా మలుచుకున్నారని విమర్శించారు. స్కూల్ అభివృద్ధి, విద్యార్థుల విద్యార్థుల సమస్యలపై ఏమాత్రం చర్చించలేదని పేర్కొన్నారు. రాయచోటిలో టీచర్‌పై దాడి చేసి స్టూడెంట్స్ చంపేస్తే.. ప్రభుత్వం ఇంతవరకు స్పందించకపోవడం దారుణం అన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ టీడీపీ పబ్లిసిటీ మీటింగ్‌లాగా మారిందని విమర్శించారు. డైవర్శన్ కోసమే పేరెంట్స్ టీచర్స్ కార్యక్రమా



న్ని ప్రభుత్వం అట్టహాసంగా నిర్వహించిందని ఆరోపించారు. పేరెంట్స్ కంటే టీడీపీ నేతలే కార్యక్రమానికి హాజరయ్యారని పేర్కొన్నారు. పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ పేరుతో టీచర్స్‌ని ప్రభుత్వం టార్చర్ పెట్టిందని చెప్పారు. నాడు నేడు ద్వారా స్కూల్స్‌ని జగన్ డెవలప్ చేస్తే, అందులో పేరెంట్స్ మీటింగ్స్ పెట్టి జగన్‌పై విమర్శలు చేయడం సిగ్గు చేటని చెప్పారు. 75 వేల కోట్లు ఖర్చు పెట్టి స్కూల్స్‌ని మాజీ సీఎం జగన్ అభివృద్ధి చేశారని సూచించారు. స్కూల్స్‌లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వివరించారు. 117 జీవోని రద్దు చేస్తామని చెప్పిన చంద్రబాబు టీచర్స్‌ని మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. 10,700 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులజ్ చేయకపోవడంతో వారు రోడ్డున పడ్డారని తెలిపారు. పెండింగ్ ఫీజు రీఎంబర్స్‌మెంట్ ఇవ్వకపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. తల్లికి వందనం ఇవ్వకపోవడంతో డ్రాపౌట్స్ సంఖ్య పెరుగుతుందని సూచించారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి ఎన్నికల్లో చెప్పిన వాగ్దానాలు అమలు చేసి సకాలంలో విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్‌మెంట్, తల్లికి వందనం పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# అమరజీవి.. భవిష్యత్తు తరానికి ఆదర్శనీయం

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా ముద్దుబిడ్డ, అమరజీవి పొట్టి శ్రీరాములు జీవితం భవిష్యత్తు తరాలకు ఆదర్శనీయమని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం కందుకూరు పట్టణంలో ఆర్యవైశ్య సభ్యులు నూతనంగా ఏర్పాటు చేసిన కాంస్య విగ్రహ ఆవిష్కరణలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండి రాకేష్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ముందుగా కందుకూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి చేరుకున్న ఎంపీ వేమిరెడ్డికి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుతో కలిసి పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహాన్ని ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే ఇంటూరి, డూండి రాకేష్ ఆవిష్కరించారు. విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. నెల్లూరు జిల్లా ప్రతిష్టను దేశవ్యాప్తం చేసిన పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లావాసి కావడం గర్వించదగ్గ విషయమన్నారు. అలాంటి గొప్ప వ్యక్తిని గుర్తు చేసుకుంటూ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసిన కందుకూరు ఆర్యవైశ్య సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. విగ్రహాలు మన గత చరిత్రకు నిదర్శనాలని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుగారి నాయకత్వంలో మన రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 45 వేల పాఠశాలల్లో మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. ఆర్యవైశ్యులు అంటే నమ్మకానికి పెట్టింది పేరని, భక్తిభావం ఉంటుందన్నారు. ప్రజలు గత ఎన్నికల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగల ఏకైక నాయకుడు నారా చంద్రబాబు నాయుడు మాత్రమేనని విశ్వసించి కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారని తెలిపారు. దానికి అనుగుణంగా మన



ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంతోపాటు రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో నడిపించే విధంగా పని చేస్తుందని వివరించారు. ఎన్నికల సమయంలో ఆర్యవైశ్యులు ఎంతో మద్దతు ఇచ్చి అత్యధిక మెజార్టీతో గెలిపించారని చెప్పారు. ఎన్నికల సందర్భంగా ఆర్యవైశ్యులకు ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేర్చుతామని స్పష్టం చేశారు.


ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మన నియోజకవర్గంలో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నందుకు ముందుగా కందుకూరు నియోజకవర్గం ఆర్యవైశ్యులు, ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. పొట్టి శ్రీరాములు మద్రాస్ రెసిడెన్సీలో తెలుగు ప్రజల ఇబ్బందులు గమనించి ప్రత్యేక రాష్ట్రం కోసం 58 రోజులు నిరాహార దీక్ష చేసి తన ప్రాణాలను త్యాగం చేశారని గుర్తు చేశారు. ఈ ప్రాంతంలో ఆర్యవైశ్యులు వ్యాపారాలను సంతోషంగా ఉండేలా రాష్ట్రం అభివృద్ధి చెందేలా తెలుగు ప్రజలు అందరూ కలిసికట్టుగా పని చేయాలని, తెలుగు దేశం జనసేన బిజెపి పార్టీలు కలసికట్టుగా పనిచేస్తూ ప్రజల సంక్షేమం కోసం ముందుకు సాగుతున్నాయని ఎమ్మెల్యే గారు తెలియజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మన యువ నాయకులు శ్రీ నారా లోకేష్ సారధ్యంలో రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు పెడుతుందని చెప్పారు.

రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ రాకేష్ మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గంలో ఆర్యవైశ్యులకు ఏదైనా కష్టం వచ్చిన వారికి అండగా ఉండటానికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముందుంటారని తెలిపారు. స్వర్గీయ పొట్టి శ్రీరాములు వర్ధంతిని డిసెంబర్ 15 ఆత్మార్పణ దినోత్సవంగా జరపాలని నిర్ణయించిన ముఖ్యమంత్రి శ నారా చంద్రబాబు నాయుడుకి రాష్ట్ర ఆర్యవైశ్యుల సంఘం తరఫున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ తటవర్తి వాసు, నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు దర్శి హరికృష్ణ, ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పల్లపోతు వెంకటేశ్వర్లు ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులు కోటా హనుమంతరావు, పట్టణ మండల పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, నార్నే రోశయ్య, జనిగిర్ల నాగరాజు మాదాల లక్ష్మీనరసింహం మరియు విగ్రహ కమిటీ నిర్వాహకులు, ఆర్యవైశ్య సోదరులు, కూటమి నేతలు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

### విద్యుత్ అధికారుల అవినీతికి

# మరో నిదర్శనం.. ఈ భవనం

**కావలి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని ఉషా నర్సింగ్ హోమ్ కూడలిలో బహుళ అంతస్తు నిర్మిస్తున్నారు. ఈ బహుళ అంతస్థుకు కావలసిన విద్యుత్తు ట్రాన్స్‌ఫారం నిర్మిస్తేనే అక్కడ నివసించే గృహాలు, షాపులకు విద్యుత్తు కెపాసిటీ కావలసినంత అందుతుంది. అయితే విద్యుత్తు అధికారుల్లో కొంత మంది తమ స్వలాభం కోసం భవన యజమాని చేత ట్రాన్స్‌ఫారానికి డబ్బులు కట్టించకుండా చేతివాటం ప్రదర్శించినట్లు విశ్వసనీయ సమాచారం. ఇక్కడ



నిర్మిస్తున్న బహుళ అంతస్తుకు కనీస నియమ నిబంధనలు కూడా పాటించకుండా నిర్మిస్తున్నారని తెలిసింది. ఉన్నతాధికారులు నిమ్మకు నీరెత్తినట్లు మౌనంగా ఉండడం విశేషం. ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వం అవినీతి లేని రహిత పాలన అందించేందుకు నిరంతరం కృషి చేస్తుంటే.. కావలి నియోజకవర్గం ఇందుకు విరుద్ధంగా ఉండడం విశేషం. విద్యుత్ అధికారులు, మున్సిపాలిటీకి సంబంధిత అధికారులు అవినీతికి పాల్పడుతూ.. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. మరి ప్రభుత్వం ఇలాంటి అధికారులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో ప్రజలకు, ప్రజా సంఘాలకు మిలియన్ డాలర్ ప్రశ్నగా మిగిలిపోయింది. కావలి పట్టణంలో ఇలాంటివి కోకొల్లుగా ఉన్నప్పటికీ అధికారులు చూస్తూ మౌనంగా ఉండిపోతున్నారంటే, దానికి అర్థం ఏమిటి ? ప్రభుత్వ అసమర్థతనా ! లేక ఎవరేమి చేయలేరు.. నాకేమీ అనే ధీమానా ! అనేది ప్రజల్లో అర్థం కాని ప్రశ్న. అలాగే కలయిక కళ్యాణ మండపంపై కూడా అధికారులకు ప్రేమ ఎంత ఉందంటే ట్రాన్స్‌ఫారం మున్సిపాలిటీ రోడ్డుపైనే ఉందని, అంతేకాకుండా వంటలు కూడా మున్సిపాలిటీ రోడ్డుపై వండుకుంటున్నారు. కళ్యాణ మంటపంలో పెళ్లి, రిసెప్షన్‌లకు అధిక డబ్బులు తీసుకుంటున్నారని, అలాంటి వారి పట్ల అధికారులెందుకు మౌనం వహిస్తున్నారో అర్థం కావడం లేదని పలువురు పేర్కొంటున్నారు. దీనిపై ప్రభుత్వం అధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

# గిరిజనులకు అండగా ఉంటా



*(మొదటి పేజీ తరువాయి)*

మాట్లాడుతూ.. యానాది కార్పొరేషన్ ఏర్పాటు చేసి గిరిజనులకు ఆర్థిక చేయూతనిచ్చి వారి జీవన ప్రమాణాలు మెరుగు పరిచేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందన్నారు. సామాజికంగా వెనుకబడి ఉన్న గిరిజన బిడ్డలకు నాణ్యమైన విద్యనందించేందుకై కోవూరు నియోజకవర్గంలోని ప్రతి మండలంలో గురుకుల పాఠశాల నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. అర్హులైన గిరిజనులకు ప్రభుత్వం పక్కా గృహాలు నిర్మించి ఇస్తుందన్న ముఖ్యమంత్రి హామీని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గుర్తు చేశారు. ఎస్టీ సబ్‌ప్లాన్ ద్వారా గిరిజన కాలనీలలో సురక్షిత తాగు నీరు, సిమెంట్ రోడ్లు తదితర మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. చాలా మంది గిరిజనులకు ఆధార్ కార్డులు లేకపోవడం మరి కొందరి ఆధార్ కార్డులో తప్పిదాల కార ణంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుకోలేక పోతున్నారన్నారు. ఇప్ప టికే ఇందుకూరుపేటలో ఆధార్ కార్డుకు సంబంధించి ప్రత్యేక డ్రైవ్ ద్వారా గిరిజన బిడ్డలకు 600కు పైగా ఆధార్ కార్డులు, బర్త్ సర్టిఫికేట్లు అందజేశామన్నారు. ఆధార్ కార్డులు లేని కారణంగా గిరిజనులు పలు సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారన్నారు. మండలంలో నిర్వహించే ప్రత్యేక ఆధార్ డ్రైవ్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండలాధ్యక్షురాలి స్థాయికి ఎదిగిన కోవూరు మాజీ ఎంపీపీ యాకసిరి రమణమ్మను ఆదర్శంగా తీసుకొని గిరిజనులు రాజకీయ చైతన్యం పొందాలన్నారు. అనంతరం ఏఆర్‌డీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్థానిక గిరిజనులకు నిత్యావసర సరుకులు పంపిణి చేశారు. కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు బషీర్, టీడీపీ రాష్ట కార్యదర్శి చెముకుల కృష్ణ చైతన్య, మండలాధ్యక్షులు చెముకుల శ్రీనివాసులు, విడవలూరు నాయ కులు అడపాల శ్రీధర్ రెడ్డి, బెజవాడ వంశీ కృష్ణారెడ్డి, ఆవుల వాసు, సుధీర్, ఏసోబు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరుకు ఆటోనగర్ హుళక్కేనా

**▶ రోడ్డుపైనే మరమ్మత్తులు సాగాల్సిందేనా ▶ జనాలకు పాట్లు యధావిధేనా**



ఆత్మకూరు పట్టణంలో రోడ్డుపైనే వాహనాలకు మరమ్మత్తులు చేస్తున్న దృశ్యం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో ఆటోకార్మికులు 16 ఏళ్లుగా అరిచి గీపెడుతున్నా ఆటోనగర్ కల కలగానే మిగలడం, శంఖుస్థాపన చేసినా అతీగతీ లేకపోవడంతో ఆత్మకూరు పట్టణంలో వారి అవస్థలు వర్ణనాతీతంగా ఉండగా జనాలకు అసౌకర్యం కూడా అదేతరహాలో ఉంది. రోడ్డుకిరువైపులా వాహనాలను నిలిపి మరమ్మత్తులు చేసుకుంటుండగా ఆమార్గాన వెళ్లే ప్రజలు మాత్రం తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ఎన్నిదపాలు ఈవిషయమై **మేజర్‌న్యూస్** అధికారుల దృష్టికి, పాలకుల దృష్టికి తీసుకెళ్ళినా స్పందన కరువైంది. ఇక ఆటోనగర్ హుళక్కేనా, రోడ్డుపైనే వాహనా మరమ్మత్తులు సాగాల్సిందేనా, గతంలో చేసిన పోరాటాలు వృధాయేనా, భూమిపూజ చేసినా ఫలితం శూన్యమేనా, ప్రజల అగచాట్లు కొనసాగాల్సిందేనా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఆత్మకూరు నడిబడ్డున బిఎస్ఆర్ సెంటరు నుండి మండలపరిషత్, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్, ఎంయివో, ఎక్సైజ్, వెలుగు, ఎన్‌ఆర్‌ఈజీఎస్, తదితర కార్యాలయాలు, ప్రభుత్వ జూనియర్ కాలేజి, హైస్కూలు, బాలికోన్నత పాఠశాల, వివిధ ప్రవేటు విద్యాసంస్థలకు వెళ్ళే రహదారికి ఇరువైపులా ఆటోవర్క్‌షాపులను కార్మికులు ఏర్పాటు చేసుకొని తమ బ్రతుకు దెరువు అనాదిగా సాగిస్తున్నారు. ఈమార్గంలో వాహనాలను నిత్యం రోడ్డుపై అడ్డంగా పెట్టి మరమ్మత్తులు చేస్తుంటారు. అదీగాక వెల్డింగ్ పనులు కూడా చేస్తుంటారు. ఈ పరిస్థితి అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, క్రిస్టియన్‌పేట, మేదరవీధి తదితర ప్రాంతాల ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతుండేవారు. వెల్డింగ్ పనుల వలన కళ్ళకు ఇబ్బందికలుగుతందని కూడా ఆందోళన చెందుతుండేవారు. 15సంవత్సరాల క్రితం స్థానిక నాయకుడు, ఆటోకార్మిక సంఘం గౌరవాధ్యక్షుడు, నేటి మున్సిపల్ కౌన్సిలర్ సూరా భాస్కరరెడ్డి కార్మికులతో కలిసి ఆటోనగర్ సాధనకై పోరాటాలు సాగించారు. ఆటోనగర్‌కు ప్రత్యేకంగా స్థలం శివార్లలో కేటాయించాలని అనేకదపాలు రాస్తారోకోలు, ధర్నాలు, తదితర ఆందోళనా కార్యక్రమాలు నిర్వహించారు. అనేక మంది తహశిల్దార్లు హామీలిచ్చినా అమలుకు నోచుకోనందున సూరా ఆధ్వర్యంలో నిరాహారదీక్షలు కూడా చేపట్టగా అధికారులు హామీలిచ్చి విరమింపజేశారు. కాగా 2016-17లో ఆర్థికశాఖ మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఏపీ ఐఐసీ చైర్మన్ పి.కృష్ణయ్య తదితరులు నెల్లూరు-ముంబాయి రహదారిపై ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని నరసాపురం సమీపంలో ఆటోనగర్ ఏర్పాటుకు స్థల పరిశీలన గావించారు. రెండుదపాలు అధికారులు, ఆటో కార్మికులతో ఈస్థలాన్ని పరిశీలించి ఇక్కడే ఆటోనగర్ కేటాయించేలా నిర్ధారించారు. ఈ ప్రతిపాదన గురించి మళ్ళీ పట్టించుకోనందున మరుగునపడింది. 2017లోనే ఈ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ బొల్లినేని కృష్ణయ్యనాయుడు దృష్టికి ఆటోనగర్ విషయం తీసుకెళ్ళారు. దాంతో అధికారులతో ప్రతిపాదిత స్థలంలో ఆటోనగర్ ఏర్పాటుకు భూమిపూజ కూడా నిర్వహించారు. ఆటోనగర్ వచ్చేసిందోచ్ అంటూ హడావిడి చేశారు. కానీ అనంతరం ఆటోనగర్ అంశమే అందరూ మరిచారు. ఆత్మకూరు పట్టణంలో బిఎస్ఆర్ సెంటరు నుండి తిప్పమీదకు వెళ్లే ప్రాధాన్యత కలిగిన రహదారి అంచునే ఆటో దుకాణాలు, రోడ్డు మీదనే వాహనాలు, మర మ్మత్తులుతో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఆటోనగర్ ఏర్పాటైతేనే కార్మికులకు సౌకర్యంగా ఉంటుంది. జనాల అవస్తలు తొలుగుతాయని, అందుకు నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం దృష్టి సారించాలని సర్వత్రా కోరుతున్నారు. ఇలాంటి అంశాలను ప్రాధాన్యతాక్రమంగా ప్రభుత్వం పరిగణించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



రోడ్డుపై జనాల అవస్థలు

## అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలు పూర్తయ్యేదెన్నటికో



నువ్వూరుపాడు అరుంధతీయవాడలో మూడేళ్ళుగా నిర్మాణం నిలిచిపోయి దర్శనమిస్తున్న అంగన్‌వాడీ భవనం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో నిధులకొరత అని, ఇతరత్రా కారణాలని అనేక భవనాలు నిర్మాణాలు అర్ధాంతరంగా నిలిచిపోయి దర్శనమిస్తుండడం, పూర్తియిన భవనాలు వివిధ కారణాలతో వినియోగంలో లేకుండా నిరుపయోగంగా దర్శనమిస్తుండడం అనాదిగా ఆనవాయితీగా ఉంది. మండలంలోని నువ్వూరుపాడు అరుందతీయకాలనీలో గత మూడేళ్లుగా ముళ్ళచెట్ల మధ్య ఒక అర్ధాంతరనిర్మాణ భవనం కన్పిస్తుంటుంది. అది అంగన్‌వాడీ భవనమని, శ్లాబ్‌లెవల్ వరకు నిర్మించి వదిలేశారని కాలనీవాసులు తెలిపారు. నువ్వూరుపాడు, మహిమలూరు, అప్పారావుపాళెం, నాగులపాడు, చెర్లోయడవల్లి, సాతానుపల్లి, శ్రీనివాసపురం, పమిడిపాడుల్లో కూడా అదేమాదిరిగా భవనాల నిర్మాణాలు నిలిచిపోయి ఉన్నాయని ఆయా గ్రామాల వారు చెబుతుండేవారు. అప్పట్లో ఒక్కో భవనానికి 7లక్షల రూపాయలవంతున మంజూరు కాగా శ్లాబ్ లెవల్ వరకు నిర్మించి వదిలేశారని చెబుతుండేవారు. ఆత్మకూరులో పలు భవనాల పరిస్థితి చూస్తే అత్యంత విడ్డూరంగా, విచిత్రంగా ఉంటుంది. 9 సంవత్సరాలుగా ఆర్‌అండ్‌బి అతిథిగృహం భవనం, ఐదేళ్ళుగా ఆర్డీవో, తహశిల్దారు కార్యాలయాల భవనాల నిర్మాణాలు ఇంకా సాగుతూనే ఉన్నాయి. సాతానుపల్లి వద్ద నిర్మించిన పాఠశాల భవనం, కమ్యునిటిహాల్ నిర్మాణం పూర్తయినా నిరుపయోగంగా ఉన్నాయి. మహిమలూరులో డ్వాక్రా భవనం 12సంవత్సరాలుగా శ్లాబ్‌లెవల్‌లో దర్శినమిస్తోంది. ఈవిషయమై అధికారులతో మేజర్‌న్యూస్ మాట్లాడగా ప్రాజెక్ట్ పరిధిలో దాదాపు 20 భవనాలు ఇలాగే ఉన్నాయని, నిధులు కొరతతో పనులు నిలిపివేవామని తెలుపగా తమవంతుగా ఏయి ద్వారా ఏఏ భవనానికి ఎంత నిధులు అవసరమో అంచనాలు వేయించి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపామని, ఇంకా నిధులు మంజూరు కాలేదని వారు పేర్కొన్నారు. మరి జిల్లా అధికారులు స్పందించి నిధులు మంజూరుకు చర్యలు తీసుకుంటారేమో చూడాల్సి ఉంది.

# ఆత్మకూరు మున్సిపాలిటీలో బలాబలాలు మారనున్నాయా

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్ కౌన్సిల్‌లో బలాబలాలు మారనున్నాయా అంటే తాజా పరిణామాలను బట్టి అది నిజమయ్యే పరిస్థితి కన్పిస్తోంది. రెండు రోజుల క్రితం ఇద్దరు కౌన్సిలర్లు వైసిపిని వీడి తెలుగుదేశంలో చేరగా ఎన్నికల సమయంలో చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్, మరో ముగ్గురు కౌన్సిలర్లు తెలుగుదేశంలో చేరారు. మున్సిపాలిటీలో 23వార్డులుండగా గత ఎన్నికల్లో షేక్ గౌస్‌బాషా, మాదాల శ్రీనివాసులు నాయుడులు తెలుగుదేశం అభ్యర్థులుగా పోటీచేసి విజయం సాధించారు. షేక్ దిల్షాద్‌బేగమ్, దగ్గుమాటి శివకోటారెడ్డిలు వైసిపి రెబల్స్‌గా పోటీచేసి గెలుపొందారు. 19మంది వైసిపి అభ్యర్థులు విజయం సాధించారు. దాంతో అప్పట్లో ఎస్టీ మహిళకు రిజర్వుకాబడిన చైర్‌పర్సన్ స్థానానికి వైసిపికి చెందిన గోపారం వెంకటరమణమ్మ ఎన్నికయ్యారు. వైస్‌చైర్మెన్లుగా వైసిపికిచెందిన షేక్ సర్దార్, డాక్టర్ కె.వి.శ్రావణ్ కుమార్‌రెడ్డిలు ఎన్నికయ్యారు. కాగా దిల్లాషద్‌బేగమ్, శివకోటారెడ్డిలు ఇండిపెంట్లుగా గెలుపొందినా వైసిపితోనే కొనసాగుతుండేవారు. కాగా వైసిపిలో కౌన్సిలర్ సూరా భాస్కరరెడ్డి అనతికాలంలోనే ఆపార్టీపై తిరుబాటుబావుటా ఎగురవేసి తరచూ వైసిపి ఎమ్మెల్యేపైనా, మున్సిపాలిటీలో జరిగిన అవకతవకలపైనా, నిధుల దుర్వినియోగంపైనా విమర్శలు చేస్తూ రెబల్‌గా కొనసాగుతుండేవారు. కాగా సార్వత్రిక ఎన్నికల్లో అప్పటి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి వైసిపి అభ్యర్థిగా, సీనియర్ నాయకులు, ఉమ్మడిరాష్ట్ర మాజీ ఆర్థికశాఖామంత్రి, ఆత్మకూరులో గతంలో అభివృద్ధిప్రదాతగా పేరుగాంచిన ఆనం రామనారాయణరెడ్డి తెలుగుదేశం అభ్యర్థిగా పోటీచేశారు. ఆసమయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, వైస్‌చైర్మన్ షేక్ సర్దార్, కౌన్సిలర్లు సూరా భాస్కరరెడ్డి, కొప్పోలు రమాదేవి, గంధళ్ళ వేణు తెలుగుదేశంలో చేరారు. ఆనం రామనారాయణరెడ్డి విజయం సాధించడంతోపాటు మంత్రివర్గంలో దేవాదాయశాఖా మంత్రి పదవి పొంది కొనసాగుతూ అభివృద్ధి, సంక్షేమం పట్ల ప్రత్యేకశ్రద్ధతో పనిచేస్తున్నారు. దాంతో ఆకర్షితులైన వైసిపి కౌన్సిలర్లు మొలబంటి రాజశేఖర్, దగ్గుమాటి శివకోటారెడ్డిలు రెండు రోజులక్రితం తెలుగుదేశంలో చేరారు. మొత్తం కౌన్సిల్ సభ్యుల సంఖ్య 23కాగా 12వ వార్డు వైసిపి కౌన్సిలర్ కొండా యుగలక్ష్మి మృతిచెందగా అక్కడ ఇంకా ఎన్నిక జరగలేదు. దాంతో కౌన్సిల్‌సంఖ్య22కాగా ఇప్పటికే తెలుగుదేశంలో సంఖ్య9కి చేరింది. వైసిపి సభ్యుల సంఖ్య 12కు



తగ్గింది. ఇరువురిమధ్య వ్యత్యాసం కేవలం 3కాగా నలుగురు వైసిపి కౌన్సిలర్లు తెలుగుదేశంలో చేరేందుకు సన్నాహాల్లో ఉన్నారని, ఈమేరకు టిడిపి నేతలతో చర్చులు కూడా జరిగాయని, మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆమోదం కోసం వేచి ఉన్నారని తెలుస్తోంది. అదేజరిగితే కౌన్సిల్‌లో తెలుగుదేశం మెజారిటీగా ఉండే పరిస్థితి కన్పిస్తోంది. మున్సిపల్ కౌన్సిల్‌లో పూర్తిమెజారిటీ వైసిపిదికాగా ఏదేని తీర్మానాలు చేయాలంటూ తెలుగుదేశంకు ఇబ్బందిగా ఉండగలదని పలువురు భావిస్తుండేవారు. కానీ పరిణామాలు చూస్తుంటే ఇప్పటికే తెలుగుదేశం బలం 9కి చేరడం, మరో నలుగురు కూడా టిడిపి వైపు చూస్తున్నారన్న ప్రచారంతో రానున్న రోజుల్లో కౌన్సిల్‌లో బలాబలాలు తారుమారు కానున్నాయని, టిడిపి మెజారిటీగా ఉంటుందని, అదీగాక ప్రధానమైన చైర్‌పర్సనే తెలుగుదేశంలో చేరడంతో కౌన్సిల్‌లో అధికార తెలుగుదేశం బలం పుంజుకోనుందని, బలాబలాలు తారుమారుకానున్నాయని, భవిష్యత్తులో కౌన్సిల్‌లో తీర్మానాలకు ఇబ్బంది ఉండబోదని ప్రచారం జోరుగా సాగుతోంది, ప్రస్థుతం 22మందిలో 9మంది తెలుగుదేశంపక్షాన, 13మంది వైసిపి పక్షాన ఉన్నారు. ఇక కోఆప్షన్ సభ్యులు ముగ్గురుకాగా ఒకరు రాజీనామా చేయగా ఒకరు తెలుగుదేశంలో చేరారు. ఒక్కరు మాత్రమే వైసిపి పక్షాన ఉన్నారు.

# దర్గాను దర్శించుకున్న ఏపీ ఎన్విరాన్మెంట్ చైర్మన్ దినేష్ రెడ్డి



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్ పేటలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ హజరత్ సయ్యద్ ఖాజా రహమతుల్లా, నాయబ్ రసూల్ వారి దర్గాను ఆదివారం ఏపీ ఎన్విరాన్మెంట్ మేనేజ్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి దర్శించుకున్నారు. దర్గా సాంప్రదాయ ప్రకారం దర్గా అకౌంటెంట్ ఖాజా వారిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా దినేష్ రెడ్డి, హజరత్ అమ్మజాన్ వారి సమాధులపై పూల చద్దరులు గలేఫులు ఎక్కించి ప్రత్యేక ప్రార్థనలు ప్రార్థించారు. అనంతరం దినేష్ రెడ్డి మాట్లాడుతూ.. దర్గాను దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అలాగే కూటమి ప్రభుత్వంలో ఉన్న రాష్ట్ర ప్రజలు సుఖ, శాంతి సంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, డాక్టర్ షేక్ ఖాజా మియా, షేక్ అఫ్జల్, స్థానిక యువకులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప శరణుఘోషతో మార్మోగిన అన్నవరం

### ఇరుముడి తో శబరిమలైకి బయలుదేరిన అయ్యప్ప స్వాములు





**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి మండలంలోని అన్నవరంలో అయ్యప్ప మాలధారణ చేసిన స్వాములకి ఆదివారం గురుస్వాములు ఇరుముడి కట్టారు. గత 41 రోజులుగా అయ్యప్ప మాల ధరించి భక్తి శ్రద్దలతో అయ్యప్ప స్వామిని సేవించి, స్వాములు శబరిమలై కి ప్రయాణమై అన్నవరం రాములవారి గుడి నుంచి ర్యాలీగా వెంకటేశ్వర్లు స్వామి గుడి వద్దకు చేరుకున్నారు. ఆ గ్రామంలో ఇంటి ముందు మాల ధారణ స్వాములకు స్వాగతం పలుకుతూ గ్రామస్తులు తమ భక్తిశ్రద్ధలను చాటుకున్నారు. స్వామియే శరణ మయ్యప్ప నామస్మరణతో అన్నవరం అంతా భక్తి భావంతో మార్మోగింది. ఇరుమూడి కట్టుకున్న అయ్యప్పలను శబరిమల యాత్రకు బంధుమిత్రులు కుటుంబ సభ్యులు సాగనంపారు. క్షేమంగా వెళ్లి లాభంగా రావాలంటూ ఆకాంక్షించారు. గురుస్వాములు వాకా మహదేవ్ రెడ్డి, రామచంద్రారెడ్డి, రామిరెడ్డి, బొచ్చు అనిల్‌యాదవ్, కుటుంబ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

- మాది మానవతా విలువలున్న ప్రభుత్వం
- బాధితులను ఆదుకున్న సీఎంకి ధన్యవాదాలు
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** మానవతా విలువలున్న ముఖ్యమంత్రి అని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి చంద్రబాబు నాయుడుని కొనియాడారు. నెల్లూరు నగరం మాగుంట లే అవుట్‌లోని విపిఆర్ నివాసంలో కోవూరు మండలం పాటూరుకు చెందిన మట్టెం కృష్ణయ్యకు 1,62,000 ఇందుకూరుపేట కొత్తూరుకు వాసి పూనమల్లి వెంకట రమణయ్యకు 1,03,327, లేగుంటపాడుకు స్వర్ణ సుబ్బమ్మకు 81,000 బుచ్చి మండలం దామరమడుగు వాసి ఏటూరి 1,42,290 ఇందుకూరు పేట మండలం మైపాడు గ్రామానికి చెందిన పల్లికొండ శ్రీనివాసులు 1,19,386, బండి సుందీప్ 1,64,733 బుచ్చి మండలం పెనుబల్లి వాసి భాస్కర్ రెడ్లకు 84,000 మొత్తం 8,56,773 రూపాయల కోవూరు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులు అందుకున్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు ద్వారా అనారోగ్య బాధితులను ఆదుకున్న ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## జొన్నవాడకు రాష్ట్ర జ్యూడీషరీ డైరెక్టర్



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానం, జొన్నవాడ క్షేత్రం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జుడీషరీ డైరెక్టర్ అవధానం హరిహర నాథ శర్మ ఆదివారం ఉదయం శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి ఆర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి అతిథులకు స్వాగత ఏర్పాట్లు చేయించి శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారికి శ్రీ మల్లికార్జున స్వామి వారికి శ్రీ వల్లి దేవసేన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి శ్రీ కామాక్షితాయి అమ్మవారి దర్శనం కల్పించారు. ఆలయ అర్చకులు అతిథులను శేష వస్త్రములతో సత్కరించి వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాలు అందజేశారని సహాయ కమీషనర్, కార్యనిర్వహణాధికారి ఆర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి తెలిపారు.

# బ్లాక్ మార్కెట్‌లో గ్యాస్ విక్రయాలు

- పట్టించుకోని అధికారులు



**కలిగిరి, మేజర్‌న్యూస్ :** కలిగిరి మండల కేంద్రంలో కృష్ణారెడ్డి పాలెం పంచాయతీలోని కొందరు అనధికార వ్యక్తులు అధిక ధరలకు గ్యాస్ విక్రయిస్తున్న విషయం తెలిసిందే. ఆన్‌లైన్ బుకింగ్‌లకు గ్యాస్ అందు బాటులో ఉన్నా కానీ డెలివరీ బాయ్స్ కొందరు అనధికార వ్యక్తులు కుమ్మక్కై పల్లెల్లో గ్యాస్ విక్రయించే వారికి ఏటువంటి ఆన్‌లైన్ బుకింగ్ లేకుండా సరఫరా చేస్తున్నారు వినియోగదారుడు సంబంధిత గ్యాస్ ఏజెన్సీ ఫోన్ చేస్తే మీ పల్లెలోనే అందుబాటులో ఉన్నది అతని దగ్గరకు వెళ్లి కొనుక్కోండి అంటూ సమాచారం చేరవేస్తున్నారు. ప్రవేట్ వ్యక్తులు మీరు అదనంగా 300 రూపాయలు చెల్లించడానికి సిద్ధంగా ఉంటే, ఎప్పుడు కావాలంటే అప్పుడు గ్యాస్ బండలను సరఫరా చేస్తాము అంటున్నారు. ఈ అక్రమ విక్రయాలను అధికారులు అరికట్టి నివాస ప్రాంతాల్లో అధిక మొత్తంలో గ్యాస్ సిలిండర్లు నిలవ చేయడం కరెక్ట్ కాదని దానివల్ల ఎంతైనా ప్రమాదం పొంచి ఉందని స్థానికులు వాపోతున్నారు.

# అమ్మవారి ఆలనా పాలన చూసేదెవరు ?



*(మొదటి పేజీ తరువాయి)*

ఆలయ ఈవో శ్రీనివాసులురెడ్డి ప్రవర్తన సరిగా లేదని ఆరోపణలు చేశారు. ఆలయంలో నిర్వహించాల్సిన పూజలను సైతం దేవాదాయ శాఖకు విరుద్ధంగా నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. అన్నదానం వద్ద తమను హేళన చేస్తూ మాట్లాడి అవమానపరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. కాళరాత్రి నవావరణ పూజ అనంతరం దర్శనం కల్పించలేదని సిబ్బంని అడిగితే దురుసుగా ప్రవర్తించారని తెలిపారు. ఇంత జరిగినా అమ్మవారిని రోడ్డుకు లాగడం ఎందుకని సహనం వహించానని తెలిపారు. అమ్మవారి సన్నిధిలో నిద్ర చేసే సమయంలో స్వయంగా అమ్మవారి కలలోకి వచ్చి ఈ విషయాన్ని బహిర్గతం చేయాలని సూచించినట్లు ఆయన తెలిపారు. ఈవో తీరుపై స్వామి అమ్మవార్లు సైతం సంతృప్తిగా లేరని తెలిపారు. దేవాదాయ శాఖ స్పందించి ఈఓపై చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో 'ఓం నమశ్శివాయ ఆధ్యాత్మిక సేవాసమితి' తరపున న్యాయ పోరాటం చేస్తామని వెల్లడించారు. అమ్మవారి పరమ భక్తురాలైన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఈ ఘటనపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.

### జొన్నవాడ దేవస్థానంలో ప్రవేట్ మహిళ ఉద్యోగి ఆవేదన..

బుచ్చిరెడ్డిపాలెం జొన్నవాడ దేవస్థానంలో తాను గత కొన్ని సంవత్సరాల నుంచి విధులు నిర్వహిస్తున్నామని, కానీ నన్ను అన్యాయంగా ఉద్యోగం నుంచి తొలగించి కనీసం జీతం కూడా ఇవ్వలేదని పద్మమ్మ అనే మహిళ తెలిపిం. దీనిపై ఈవో శ్రీనివాసులు రెడ్డిని అడిగితే.. ఎమ్మెల్యే ఆదేశాలతో ఉద్యోగం తీసేశారని చెప్పారని వాపోయిం. కనీసం 6 నెలల జీతం ఇవ్వలేదని, అందులో ఒక నెల జీతం డిసెంబర్ నెలలో వేశారని తెలిపారు. వేసిన జీతం కూడా ఎందుకు వేశారో అర్థం కావడం లేదని, తనను ఎందుకు తొలగించారో చెప్పాలని డిమాండ్ చేసిం. దీనిపై ఎమ్మెల్యే స్పందించి తమకు న్యాయం చేయాలని ఆమె కోరారు.

# కోహా ఇంటిగ్రేటెడ్ లైబ్రరీ సిస్టం పుస్తక ఆవిష్కరణ



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో తిరుపతి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ప్రాంగణంలో డిసెంబర్ 7, 8వ తేదీలలో జరిగే టెంపుల్ 2024 అను జాతీయ సదస్సులో భాగంగా కావలికి చెందిన పీబీఆర్ విశ్వోదయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్‌లో లైబ్రేరియన్ పనిచేయుచున్న డాక్టర్ ఓ.శేషయ్య రచించిన 'కోహా ఇంటిగ్రేటెడ్ లైబ్రరీ సిస్టం" అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై ఈ పుస్తకాన్ని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సిహెచ్. అప్పారావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.భూపతి నాయుడు, ద్రావిడ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం.దొరస్వామి నాయుడులు ఆవిష్కరించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని రచయిత శేషయ్య మాట్లాడుతూ.. ఈ పుస్తకం గ్రంథాలయ నిర్వహణను డిజిటలైజేషన్ చేయడంలోనూ, సమర్థవంతంగా నిర్వహించడంలోనూ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డెసిడాక్ డైరెక్టర్ డాక్టర్ కె.నాగేశ్వర రావు, ఇన్ ఫ్లిబ్ నెట్ డైరెక్టర్ దేవిక పి.మడల్లి, ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం అధ్యక్షులు కల్యూర్, ఈ జాతీయ సదస్సు కార్యదర్శి ఆచార్య కొంగర సురేంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పలువురు గ్రంథాలయ ప్రొఫెషనల్స్ పాల్గొని డాక్టర్ ఓ. శేషయ్యను అభినందించారు.

## ఎమ్మెల్సీ పర్వత రెడ్డిని కలిసిన వైసీపీ నాయకులు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు వైసీపీ నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డితో 48వ డివిజన్ వైఎస్‌ఆర్‌సీపీ సీనియర్ నాయకులు సిద్దిక్ ఆధ్వర్యంలో ఆదివారం నెల్లూరు రాంజీ నగర్‌లోని నగర కార్యాలయంలో భారీ స్థాయిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. అందరం కలిసికట్టుగా పనిచేసి పార్టీని బలోపేతం చేద్దామని వారికి సూచించారు. డివిజన్ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార దిశగా పోరాటం సాగించాలని సూచించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని మళ్లీ అధికారంలోకి తెచ్చుకొని జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని వారికి పిలుపునిచ్చారు.

# జడ్పీహెచ్ పాఠశాలలో ఘనంగా మెగా పేరెంట్స్ మీటింగ్




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని సౌత్ మోపూర్ గ్రామంలో (07-12-2024) శనివారం వాణిశ్రీ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మెగా పేరెంట్స్ మీటింగ్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్రస్థాయి సీపీఐ సీనియర్ నాయకులు పముజుల దశరథ రామయ్య పాల్గొని మాట్లాడుతూ.. ఇక్కడ చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు చదువులోనే కాకుండా, క్రీడలు ఇతర రంగాలలో కూడా రాణించి ఈ పాఠశాలకు మంచి పేరు తెచ్చారు. వారికి అభినందనలు తెలియజేయడమే కాకుండా వారిని అన్ని విధాలుగా తీర్చిదిద్దుతున్న టీచర్లు కూడా అభినందనలు తెలియజేశారు. అనంతరం టీడీపీ నాయకులు రాపూర్ శేఖర్ మాట్లాడుతూ.. పాఠశాల అభివృద్ధి కొరకు నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం స్కూల్ ప్రధానోపాధ్యాయులు షేక్ అన్వర్ హుస్సేన్ మాట్లాడుతూ.. తల్లిదండ్రులు పిల్లల కోసం కొంత సమయాన్ని కేటాయించాలని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్య ప్రమాణాలు మెరుగుపరచడమే ఈ మెగా టీచర్, పేరెంట్స్ మీటింగ్ ప్రధాన ఉద్దేశం అని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థిని మా సొంత బిడ్డల ఆదరించి నైతిక విలువలతో కూడిన విద్య బోధనలు బోధిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ బి రాజశేఖర్ నెల్లూరు రూరల్ ఎస్ఐ, పాఠశాల కమిటీ చైర్మన్ తుళ్లూరు పెంచలయ్య, ఏఈపిఆర్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు పాఠశాల కమిటీ సభ్యులు, గ్రామ పూర్వ విద్యార్థులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి వరప్రసాద్, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 10, 11 తేదీల్లో ఓరిఎంటేషన్‌పై శిక్షణ : ఎంపీడీఓ



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈనెల 10వ తేదీ నుంచి 11వ తేదీ వరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఓరిఎంటేషన్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మండల ప్రజా పరిషత్ ఉన్నతాధికారిణి నాగమణి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. అన్ని గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు, గ్రామ సచివాలయాల సిబ్బంది శిక్షణ పొందుతారని ఎంపీడీఓ అన్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కార్యక్రమం జరుగుతుందన్నారు. అల్పాహారం, భోజనం సౌకర్యం ఉంటుందని ఎంపీడీవో తెలిపారు.

## స్మశాన వాటిక, ఈద్గాకు అదనపు భూమి కేటాయించండి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రం ముస్లిం స్మశాన వాటిక, ఈద్గాకు అదనపు భూమి కేటాయించాలని ముస్లిం కుటుంబాలు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివారం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి ముస్లిం కుటుంబాలు వినతిపత్రం ఇచ్చారు. అదనపు భూమి ఎందుకు అవసరం అనే విషయాన్ని ఎమ్మెల్యేకు తెలియజేశారు. ఎమ్మెల్యే వీరి విజ్ఞప్తిపట్ల సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 104వ జయంతి సభ..



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని ప్రముఖ ఆధ్యాత్మిక సాహితీవేత్తలు వేద ఘన పాటీ కీర్తిశేషులు బ్రహ్మశ్రీ ఆ రివిత్తూరు విశ్వనాథ శ్రౌతుల వారి 104వ జయంతి సభను స్థానిక టీవీఎస్ కళ్యాణ సదనం నందు ఆదివారం ఆయన శిష్య బృందం ఘనంగా నిర్వహించారు. ఉదయం గణపతి పూజ, వేద మాత కలశ స్థాపన, నెల్లూరు నగరంలోని వేద పండితులు బ్రహ్మశ్రీ నేలనూతల గురుదత్త శర్మ ఘనపాటి బ్రహ్మశ్రీ సూరం వెంకట సుకుమార్ శర్మ ఘనపాటిలచే కృష్ణ యజుర్వేద పారాయణం సాయంత్రం వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన శిష్యులు వేద సాహిత్య పరిషత్ కార్యదర్శి మాచవోలు భాస్కర శర్మ మాట్లాడుతూ.. విశ్వనాథ శ్రౌతుల గురువు ఉత్తర దక్షిణ భారతదేశ ప్రాంతాలైన ఆసేతు హిమాచల పర్యంతం పర్యటించి ఆయన ఆధ్వర్యంలో వెయ్యికి పైగా సోమ యాగాలను నిర్వహించారన్నారు.వందలాది మంది శిష్యులను వేదమాతకు అందించారన్నారు. నెల్లూరు నగర వాస్తవ్యులై నందున మేము ఆయన వద్ద గురుకుల శిష్యరికము చేసి వేద విద్య అభ్యసించామన్నారు. వారి కుమారులు బ్రహ్మశ్రీ అరివిత్తూరు భర్గ గణపతి శర్మచే విశ్వమానవాళి కోసం శాంతి మంత్రం పఠించి వేద సాహిత్య సభను ఆశీర్వదించారు.

## భారీగా రేషన్ బియ్యం పట్టివేత




**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రాజేశ్వరరావు, కావలి రూరల్ ఎస్ఐ తిరుమలరెడ్డి వారి సిబ్బందితో కలిసి తనిఖీల్లో భాగంగా కావలి రూరల్ మండలం గౌరవరం జాతీయ రహదారిపై తనిఖీలు నిర్వహిస్తుండగా ఒంగోలు వైపు నుండి చెన్నై వైపు పోవుచున్న ఏపీ.39. యువీ.8436 ఐచర్ లారీలో ఉన్న వస్తువుల్ని పరిశీలించగా అవి రేషన్ బియ్యం అని కనుగొని లారీను స్వాధీనం చేసుకొని రూరల్ స్టేషన్‌కి తరలించారు. డ్రైవర్‌ని పోలీసులు విచారించగా కందిపల్లి రాము తండ్రి నాగరాజు 42 సంవత్సరాలు అని తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అక్రమ మద్యం కలిగిన వ్యక్తి అరెస్ట్



**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి మండలంలోని బ్రాహ్మణక్రాక కోనేరు సెంటర్ వద్ద ఆదివారం అక్రమంగా 15 మద్యం సీసాలను కలిగివున్న చామదల గ్రామానికి చెందిన మల్లెపు సీనయ్యను అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు జలదంకి ఎస్ఐ లతీఫున్నిసా తెలిపారు.

## కుప్పం హార్టికల్చర్ హబ్ సిబ్బంది ఏర్పాటుపై కలెక్టర్ దృష్టికి

**- ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్**



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా పరిషత్ మందిరంలో ఆదివారం నిర్వహించిన జిల్లా సమీక్ష కమిటీ సమావేశానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పాల్గొన్నారు. టిడిపి ప్రభుత్వంలో కుప్పం హార్టికల్చర్ హబ్ ( సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ) ఏర్పాటు చేసి సుమారు 22 కూరగాయలు, పూలు ఇలా అనేక రకాలు డెవలప్మెంట్ చేసే ప్రక్రియ కొనసాగించారని, అతి తక్కువ ఖర్చుతో ఏడాదికి 3.5 కోట్లు టర్నోవర్ చేశారని, అయితే అక్కడ సిబ్బంది కొరత ఉందని పూర్తిస్థాయి సిబ్బందిని ఏర్పాటు చేస్తే వండర్ క్రియేట్ చేయొచ్చని సమావేశంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.

## ప్రాజెక్ట్ ఫెలో రిక్రూట్‌మెంట్‌కు ఇంటర్వ్యూలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రాజెక్టు ఫెలో రిక్రూట్మెంట్ కోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఐఐసీ క్లస్టర్ ప్రాజెక్టు ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ ప్రొఫెసర్ డిఎం మమత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్వ్యూలో అర్హులైన అభ్యర్థులు తమ బయోడేటా ఒరిజినల్ సర్టిఫికెట్లు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో ఉదయం 10 లోపు పరిశీలనకు రావాలని కోరారు. షార్ట్ లిస్టెడ్ అభ్యర్థులు మధ్యాహ్నం మూడు గంటల నుంచి ఇంటర్వ్యూలుకు మహిళా విశ్వవిద్యాలయం సెరికల్చర్ విభాగం వద్దకు రావాలన్నారు. పూర్తి వివరాలకు తమ వెబ్సైట్ ను సందర్శించాలని కోరారు.

## రైతులు పంటల బీమా చేసుకోవాలి



**రొంపిచెర్ల మేజర్‌న్యూస్:** రైతులు సాగు చేస్తున్న మామిడి, టమోటా పంటలకు భీమా చేసుకోవాలని ఉద్యానవన శాఖాధికారిని సంతోషి కుమారి తెలిపారు. ఆదివారం స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మామిడి, టమోటా పంటలు పండించే రైతులకు ప్రభుత్వం ఇన్సూరెన్స్ చేసుకునే వెసులుబాటు కల్పించిందన్నారు. మామిడి పంటకు ఒక ఎకరానికి రూ.1750 చెల్లిస్తే, పంట నష్టం జరిగితే రూ.35 వేలు భీమా వస్తుందన్నారు. టమోటాకు ఒక ఎకరానికి రూ.1250 ఇన్సూరెన్స్ చెల్లించి, పంట నష్టం జరిగితే భీమా రూ.25 వేలు వస్తుందన్నారు. ఇన్స్యూరెన్స్ చెల్లించడానికి ప్రభుత్వం ఈ నెల 15 వ తేదీ వరకు గడువు ఇచ్చిందన్నారు. అక్టోబర్ 01 వ తారీఖు నుండి టమోటా పంట సాగు చేసేవారు టమోటా పంట ఇన్స్యూరెన్స్ చేయడానికి అర్హులని తెలిపారు. రైతులు పంటలకు భీమా చేసుకుంటే ప్రకృతి వైపరీత్యాల జరిగే నష్టాన్ని తగ్గించుకోవచ్చన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## స్కౌట్ విద్యార్థికి ఎమ్మెల్యే బొజ్జల అభినందనలు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం బాబు అగ్రహారం పురపాలక ఉన్నత పాఠశాలకి చెందిన స్కౌట్ విద్యార్థిని ఎస్. శ్రీనివాసులును శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అభినందించారు. ఇటీవల రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా రాజ్య పురస్కార్ సర్టిఫికెట్ పొందిన ఎస్. శ్రీనివాసులును అభినందనలు తెలుపుతూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని అయన ఆకాంక్షించారు. ఈ సందర్బంగా స్కౌట్ మాస్టర్ ఎస్ కె అజారుద్దీన్, సహాయ కమీషనర్ పార్వతి, స్కౌట్ మాస్టర్ యోగానందం, పాఠశాల కమిటి చైర్మన్ రజియా పాల్గొన్నారు.

## కమ్యూనిటేషన్ రికవరీ నిలుపుదల ఉత్తర్వులపై హర్షం




**పలమనేరు మేజర్ న్యూస్ :** ఏపీ రాష్ట్ర ఖజానా అండ్ లెక్కల శాఖ సంచాలకులు జారీ చేసిన మెమోలో అక్టోబర్ 31 20 24 నాటికి 11 సంవత్సరాల మూడు నెలలు కమ్యూనిటేషన్ కాల పరిమితి దాటిన ప్రతి ఒక్క పెన్షనర్‌కు కమ్యూనికేషన్ రికవరీ నిలుపుదల చేయవలసినదిగా రాష్ట్రం లోని ఖజానా కార్యాలయమునకు ఉత్తర్వులు ఇవ్వడం హర్షనీయమని ఏపీ రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వి. గురు రాజారావు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం పలమనేరు నియోజకవర్గ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గతంలో నిర్ణయించిన 15 సంవత్సరాల కాలంలో కమ్యూటేషన్ రికవరీ పై రిటైర్డ్ ఉద్యోగులు హైకోర్టు ను ఆశ్రయించి ఇంటీరియర్ ఉత్తర్వులను పొందామన్నారు.19 80 లో బేసిక్ పెన్షన్ లో 10.7 శా తానికి సమానంగా 40 శాతం మొత్తాన్ని రిటైర్డ్ అయ్యే సమయంలో తీసుకొని 15 ఏళ్లలో ప్రభుత్వానికి చెల్లిస్తామన్నారు. అయితే20109వ పే కమిషన్ భారీగా జీతాలను పెంచడంతో బేసిక్ పెన్షన్ లో 8.4 శాతానికి తగ్గించి ఆ మేరకు 40 శాతం మొత్తాన్ని రిటైర్డ్ ఉద్యోగులకు కమ్యూటేషన్ మొత్తాలను అందించామన్నారు. ఇదే సమయంలో రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్లు12 శాతం నుంచి 7 శాతానికి తగ్గించారు.1980లో మనిషి సగటు జీవితకాలం 57 ఏళ్ల కాగా 2010లో 72 ఏళ్లకు పెరిగింది అన్నారు. సగటు వయసు పెరగడం వల్ల ప్రభుత్వానికి విశ్రాంతి ఉద్యోగి చెల్లింపులో నష్టం జరిగే అవకాశం తగ్గిపోయింది. పై విషయాలను రిటైర్డ్ ఉద్యోగులు హైకోర్టు ముందు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి, గౌస్, నరసింహులు, ఆంజప్ప, చంద్రశేఖర్, గురుస్వామి నాయుడు, రెడ్డప్ప, మస్తాన్,చక్రపాణి శెట్టి, మోహన్, సులోచన, వెంకటేష్, అక్బర్ బాషా, సాంబయ్య, సోమశేఖర్, బాలసుబ్రమణ్యం, వీరభద్ర గౌడు, మాలతి, నాగభూషణమ్మ, జిక్రియ, కృష్ణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు టాటా ఎనర్జీ డ్రింక్ పంపిణీ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీ యూనివర్సిటీ వద్ద నిర్వహించిన వి రన్ ఫర్ తిరుపతి కార్యక్రమంలో తిలక్ రోడ్ లోని ఎస్ బి బి మెడికేర్ ఆధ్వర్యంలో టాటా కంపెనీ ఎనర్జీ డ్రింక్ ను యువతకు క్రీడాకారులకు ఉచితంగా పంపిణీ చేశారు. నగరం నుంచి పెద్ద సంఖ్యలో క్రీడాకారులు ఈ కార్యక్రమానికి తరలి రావడంతో 5000 మందికి టాటా కంపెనీ ఎనర్జీ డ్రింక్ తో పాటు అరటి పండ్లు ఉచితంగా పంపిణీ చేసినట్లు ఎస్ బి బి మెడికేర్ ఎండి లోకేష్ చౌదరి, చేతన్ కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉదయం 5 గంటలకే పెద్ద సంఖ్యలో తరలి రావడంతో క్రీడాకారులు ఎనర్జీ గా ఉండేందుకు టాటా కంపెనీ ఎనర్జీ డ్రింక్‌తో పాటు అరటి పండ్లు పంపిణీ చేశామన్నారు. క్రీడాకారులు ఎక్కడ అలసిపోకుండా దృఢంగా ఉండేందుకు ఇవి పంపిణీ చేశామన్నారు. క్రీడాకారులకు ఎస్ బి బి మెడికేర్ తరపున తమ సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. ఉయ్.ఫర్ రన్ కార్యక్రమంలోఈ కార్యక్రమానికి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ రవి నాయుడు తో పాటు తిరుపతి డిఎస్పి వెంకటనారాయణ క్రీడాకారులు హాజరయ్యారు. గతంలో కూడా ఎస్ బి బి మెడి కేర్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు ఉచితంగా ఎనర్జీ డ్రింక్ తో పాటు పండ్లు పంపిణీ చేసినట్టు గుర్తు చేశారు. అలాగే తమ మెడికేరా ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం కూడా నిర్వహించినట్టు చెప్పారు.

### అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా,

# సంక్షేమ పథకాల్లో అర్హులుగా గుర్తించాలి



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగాను, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో అర్హులుగాను గుర్తించాలని ఫోరం పర్ అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ అండ్ మినీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వేమేశ్వరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పలమనేరులో సరస్వతి అధ్యక్షతన చిత్తూరు జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. మొదట 42 రోజులు సమ్మె లో ప్రాణదానం చేసి చనిపోయిన 13 మందిని స్మరించుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా వేమేశ్వరి మాట్లాడుతూ ఐసిడిఎస్ ప్రారంభమై సుమారు 48 సంవత్సరాలు గడుస్తున్నా అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెట్టి చాకిరి చేయించుకుని మోసం చేస్తున్నారని విమర్శించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో అంగన్వాడీలు ముందు వరుసలో ఉంటారనే విషయం తెలిసి వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా ఎందుకు గుర్తించలేదో సమాధానం చెప్పాలని నిలదీశారు. అంగన్వాడీలకు ప్రభుత్వాలు పెట్టే పని భారం వలన ఎంతోమంది శారీరక, మానసిక క్షోభ లకు గురై ప్రాణాలు కోల్పోయినా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాణాల విలువ తెలియకపోవడం బాధాకరమన్నారు. ప్రస్తుతం అంగన్వాడీలకు ఇస్తున్న గౌరవేతనాన్ని రద్దుచేసి కనీస వేతనం ఇవ్వాలని, మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా గుర్తించాలని, అంగన్వాడీలకు ఆరోగ్య నిమిత్తం వేతనంతో కూడిన మెడికల్ లీవులు, రిటైర్మెంట్ అయిన అంగన్వాడి పేర్లు ఉద్యోగులుగా చూపించే యాప్ నుండి వెంటనే తొలగించాలన్నారు. ఇకనైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, రిటైర్మెంట్ బెనిఫిట్స్ స్కీం అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో 10 మండలాల వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా నూతన కమిటీ ఎన్నిక జరిగింది. అధ్యక్షురాలుగా శైలజ, కార్యదర్శిగా సరస్వతి, కోశాధికారిగా చిలకమ్మ, ఉపాధ్యక్షురాలుగా కవిత. సహ కార్యదర్శిగా నిర్మల, సభ్యులుగా రెడ్డమ్మ, అరుణ, కామాక్షి, నాగరత్న ,పరిమళ, లోహిత, గౌరవ అధ్యక్షులుగా డి.వి .మునిరత్నంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ఉద్యమాల ద్వారానే రైతుల సమస్యలు పరిష్కారం

**- కూలీ సంఘం రాష్ట సహాయ కార్యదర్శి జి.సునీత**

**-సావనీర్ ఆవిష్కరణ సభలోవక్తల ఉద్ఘాటన**

**నాయుడుపేట టౌన్, మేజర్‌న్యూస్:** ఉద్యమాల ద్వారానే రైతు సమస్యల పరిష్కారంఅవుతాయని రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జి.సునీత అన్నారు. రైతు కూలీ సంఘం రాష్ట్ర మహాసభల విశేషాలతో తెచ్చిన సావనీర్‌ని ఆదివారం స్థానిక విశ్రాంత ఉద్యోగుల భవన్‌లో ఆవిష్కరించారు. రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జి.సునీత మాట్లాడుతూ వ్యవసాయాన్ని గిట్టుబాటు కానివ్వకుండా చేసిన పాలకుల విధానాలే వ్యవసాయ రంగ సంక్షోభానికి కారణమన్నారు. ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల తయారీని విదేశీ, బహుళ జాతి కంపెనీలకు కట్టబెట్టడం వల్లనే పెట్టుబడులు పెరిగి రైతాంగానికి గిట్టుబాటు కాకుండా పోయిందన్నారు. పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని గత మూడేళ్లుగా రైతాంగం ఆందోళన చేస్తున్నా మోడీ మొండి వైఖరితో వ్యవహరిస్తున్నాడని విమర్శించారు. ఢిల్లీలో రైతులపై జరిగిన లాఠీచార్జిని ఆమె ఖండించారు. రైతాంగం సంఘటిత ఉద్యమాల ద్వారానే సమస్యలను పరిష్కరించుకోగలుగుతారని పిలుపునిచ్చారు. ఏఐఎఫ్ టియు న్యూ రాష్ట్ర నాయకులు ఎల్. లక్ష్మీ రెడ్డి మాట్లాడుతూ కారుచౌక కూలీలను అందించేందుకే రైతుల నుంచి బలవంతంగా భూములు గుంజి సెజ్‌ల పేర కంపెనీలకు కట్టబెట్టారని అన్నారు. పరిశ్రమల్లో పని చేస్తున్న కార్మికులకు ఎలాంటి హక్కులు లేకుండా కంపెనీ యాజమాన్యాలు వెట్టి చేయిస్తున్నారని అన్నారు. రోజుకి 14గంటల పని దినాన్ని అమలు చేసేందుకు మోడీ పూనుకోవడం వెనక కార్పొరేట్ శక్తులు మన శ్రమ శక్తిని దోచుకునేందుకు అవకాశంకల్పించడమేనన్నారు. ఈ సభలో రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వివి రమణయ్య, ఆర్ సుబ్బరాయుడు జిల్లా నాయకులు జి.కృష్ణారెడ్డి, వి.రవీంద్ర, ప్రజాతంత్ర చేనేత కార్మిక సంఘం నాయకులు సిహెచ్ చిన ఓబయ్య తదితరులు పాల్గొన్నారు.






## గంగ జాతరపై సమీక్ష సమావేశం

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** స్థానికంగా వెలసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ గంగ జాతర సంబంధించి ఆదివారం రాత్రి స్థానిక భజన మందిరం వద్ద జాతర కమిటీ సభ్యులు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు ప్రసాద్ మాట్లాడుతూ 10 మంగళవారం రాత్రి చాటింపు, 17,18 తేదీలలో గంగ జాతర నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామస్తులు ఐకమత్యంగా ఉండి గంగ జాతరను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గంగ జాతర కమిటీ సభ్యులు గ్రామస్తులు యువకులు రజకులు తోటి కులస్తులు పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్ప స్వామి గ్రామోత్సవం, పడిపూజ





**జలదంకి, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన జలదంకిలోని అయ్యప్ప సేవా సమాజం ఆధ్వర్యంలో శనివారం రాత్రి అయ్యప్ప స్వామి గ్రామోత్సవం నిర్వహించారు. జ్యోతులతో చిన్నారులు గ్రామోత్సవంలో పాల్గొన్నారు. ఆదివారం అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం కన్నుల పండువగా జరిగింది. పలు గ్రామాల నుంచి అయ్యప్ప మాల ధారణ స్వాములు పడిపూజా కార్యక్రమంలో పాల్గొని భక్తిశ్రద్ధలతో అయ్యప్పను సేవించారు. జానకి రామలింగేశ్వర స్వామి ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఆలయ ప్రధాన అర్చకులు కుందుర్తి సతీష్ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు వాకా మహాదేవ్ రెడ్డి, వడ్డే రామిరెడ్డి స్వామి, అయ్యప్ప స్వామి, బ్రహ్మారెడ్డి స్వామి, రామచంద్రారెడ్డి స్వామి, మహాదేవ రెడ్డి స్వామి, తాతిరెడ్డి స్వామి, హజరత్ రెడ్డి స్వామి, మండల పార్టీ కన్వీనర్ పులిగుంట మధుమోహన్ రెడ్డి స్వామి, వైసీపీ నేత తిప్పారెడ్డి ఇందిరమ్మ, అశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.

# వేదగిరిపై ముగిసిన అఖండ గోవింద నామ సంకీర్తన



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలం నరసింహకొండ పై వేంచేసియున్న శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహస్వామి వారి దేవస్థానం నందు గురుపాదుఖ పీఠం నెల్లూరు వారిచే 24 గంటలు అఖండ గోవింద నామ సంకీర్తన కార్యక్రమం ఆదివారం వైభవంగా ముగిసింది. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ భాస్కరా చార్యులుచే మంగళ హారతి కార్యక్రమం అనంతరం గోవింద నామ సంకీర్తన కార్యక్రమును ముగించారు. ఈ సందర్భంగా గురు పాదుఖ పీఠం సభ్యులు మణి ప్రసాద్ మాట్లాడుతూ.. ఇంతటి అవకాశం కల్పించిన ఆలయ కార్యనిర్వహణాధికారికి అర్చక బృందంకు, దేవస్థాన సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఆలయ కార్యనిర్వహణాధికారి వేమూరి గోపి మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం ఇంతటి ప్రసిద్ధి చెందిన దేవస్థానంలో జరగడం సంతోషంగా ఉందని దీనికి కారణమైన గురుపాదుఖ పీఠం సభ్యులు అందరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని జరపాలని కోరారు. అనంతరం గురుపాదుఖ పీఠం బృందం వారు ఆలయ కార్యనిర్వహణాధికారిని సత్కరించగా ఆలయ కార్యనిర్వహణాధికారి బృందం సభ్యులకు ప్రసాదాలు అందజేశారు.

# కులమతాలకతీతంగా పాలించే ఏకైక పార్టీ బీజేపీ



## ఆత్మీయ సమావేశంలో సన్నపరెడ్డి సురేష్

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** కుల, మతాలకు, వర్గాలకు తావు లేకుండా పరిపాలించే పార్టీ భారతీయ జనతా పార్టీ అని ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపరెడ్డి సురేష్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయగిరిలోని కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతదేశం ఐకమత్యంగా ఉందంటే దానికి ప్రధాన కారణం బీజేపీ అన్నారు. చిన్నతనం నుంచి బీజేపీ కార్యకర్తగా ఎదిగానన్నారు. తన సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం బీజేపీలో ఎన్నో పదవులు కట్టబెట్టి జాతీయ,రాష్ట్ర స్థాయిలో ముందు వరుసలో నిలబెట్టింది అన్నారు. అలాగే ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతం కొరకు పాటుపడాలన్నారు. కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా ఆదుకునేందుకు తాను సిద్ధంగా ఉన్నానన్నారు. పార్టీ ఉనికి కోసం ఎన్నో లాఠీ దెబ్బలు తగిలాయని, ఎంతోమంది కక్ష పూరితంగా తనపై కేసులు బనాయించారన్నారు. అవన్నీ ఎదుర్కొనే నేడు ఈ స్థాయిలో ఉన్నానన్నారు. అనంతరం ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మూడుమాల రమేష్ రెడ్డి మాట్లాడుతూ.. తన చిన్నతనం నుంచే బీజేపీ అంటే తనకు ఇష్టమని తెలిపారు. నెల్లూరు జిల్లాలోకి వెళితే బీజేపీ అంటే సన్నపరెడ్డి సురేష్ రెడ్డి పేరు చెబుతారని పేర్కొన్నారు. అలాంటి మహానేత అడుగుజాడల్లో నడిచేందుకు తాను సిద్ధంగా ఉన్నానన్నారు. తన ఎదుగుదలకు బీజేపీ పార్టీ ప్రధాన కారణం అన్నారు. అనంతరం తలపై కిరీటం తొడిగి, శాలువా కప్పి, పూల బొకేతో సురేష్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. సమావేశం ముగింపు సందర్భంగా జాతీయ గీతం ఆలపించి సభ్యులందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు వంశీధర్ రెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ నాయకులు భరత్ రెడ్డి, వెంకట స్వామి నాయుడు, ఆవుల రోశయ్య, రమణయ్య, మడమల రమేష్, గడ్డం ప్రసాద్, మన్నేటి శ్రీనివాసులులతోపాటు అన్ని మండలాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# జొన్నవాడకు రాష్ట్ర జ్యూడీషరీ డైరెక్టర్



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానం, జొన్నవాడ క్షేత్రం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జుడీషరీ డైరెక్టర్ అవధానం హరిహర నాథ శర్మ ఆదివారం ఉదయం శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి ఆర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి అతిథులకు స్వాగత ఏర్పాట్లు చేయించి శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారికి శ్రీ మల్లికార్జున స్వామి వారికి శ్రీ వల్లి దేవసేన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి శ్రీ కామాక్షితాయి అమ్మవారి దర్శనం కల్పించారు. ఆలయ అర్చకులు అతిథులను శేష వస్త్రములతో సత్కరించి వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాలు అందజేశారని సహాయ కమీషనర్, కార్యనిర్వహణాధికారి ఆర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి తెలిపారు.

# మరో అల్పపీడనం



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడింది. క్రమంగా ఇది పశ్చిమవాయువ్య దిశగా కదులుతోందని, వచ్చే 24 గంటల్లో అల్పపీడనం మరింత బలపడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. 11 నాటికి శ్రీలంక-తమిళనాడు తీరానికి చేరుకునే అవకాశం ఉందని వాతావరణశాఖ అంచనా వేసింది. దీని ప్రభావంతో ఉత్తరాంధ్ర జిల్లాలతోపాటు ఉమ్మడి తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల్లో తేలికపాటి వర్షం కురిసే అవకాశముందని తెలిపింది.

# అయ్యప్ప పడిపూజలో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి రూరల్ మండలం రుద్రకోట గ్రామంలో అయ్యప్ప స్వామి గుడి సన్నిధిలో ఆదివారం ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యేకి ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్వామివారి పడిపూజ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని, ప్రజలకు అయ్యప్ప స్వామి కృపా కటాక్షాలు తప్పకుండా ఉండాలని, స్వామివారి చల్లని చూపు నియోజకవర్గ ప్రజలపై ఉండాలని కోరుకున్నారు.

# ఎమ్మెల్యే ఇంట.. జబర్దస్త్ నటులు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావ్య కృష్ణారెడ్డి ఇంట జబర్దస్త్ నటులు ఆదివారం సందడి చేశారు. రెడ్డి సంక్షేమ సంఘం కార్యక్రమంలో పాల్గొనటానికి విచ్చేసిన వారు ఎమ్మెల్యేని కలిశారు. ఎమ్మెల్యేతో కాసేపు ముచ్చటించారు. అనంతరం ఆయనతో కలిసి అల్పాహార విందు చేశారు. ఈ కార్యక్రమంలో హైపర్ ఆది, రైజింగ్ రాజు, బుల్లెట్ భాస్కర్, నరేష్, దొరబాబు, శాంతి, తదితరులు పాల్గొన్నారు.